క్లుప్తంగా

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



మేడి ఉపేందర్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే లింగయ్య

చిట్యాల : మండలంలోని వనిపాకల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు మేడి ఉపేందర్‌పై దాడి చేసి గాయపర్చిన వారిపై పోలీసులు హత్యాయత్నం కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. మండలంలోని వనిపాకల గ్రామంలో గురువారం రాత్రి ఆ గ్రామానికి చెందిన పలువురి చేతిలో తీవ్రంగా గాయపడి నార్కట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మేడి ఉపేందర్‌ను ఆయన శుక్రవారం పరామర్శించారు. ప్రశ్నించే వారిపై దాడులతో కేసులతో కాంగ్రెస్ నాయకులు ప్రతీకార చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.

ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర కీలకం



డ్రైవర్లకు గులాబీ పువ్వులు అందజేస్తున్న ఆర్‌ఎం జానకిరెడ్డి

రామగిరి(నల్లగొండ) : ప్రమాదాలను నివారించి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్లు కీలకమని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కె.జానకిరెడ్డి అన్నారు. డ్రైవర్స్ డే సందర్భంగా నల్లగొండ డిపోలో శుక్రవారం గేట్ మీటింగ్ నిర్వహించి డ్రైవర్లకు గులాబీ పువ్వు, కార్డు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీఎం శ్రీనాథ్, సూపర్‌వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా సాందీప్ పాఠశాల వార్షికోత్సవం



నృత్యాలు చేస్తున్న చిన్నారులు

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల సాందీప్ పాఠశాల 33వ వార్షికోత్సవాన్ని శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జలసాధన సమితి అధ్యక్షుడు దుశ్చర్ల సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. అనంతరం డ్యాన్స్‌లో ప్రతిభ చూపిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవహర్త జి.సత్యనారాయణరెడ్డి, మోహన్‌రావు, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ బాలికల దినోత్సవం



తిప్పర్తి : బాలికల దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

తిప్పర్తి : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడారు. బాలికలకు విద్య ఎంతో అవసరమని, ప్రభుత్వం బాలికల సంవృద్ధి యోజన, బేటి బచావో బేటి పడావో వంటి పథకాలను ప్రవేశపెట్టి ఆర్థికంగా ప్రోత్సహిస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

దామెరభీమనపల్లి పాఠశాలలో..

మర్రిగూడ: మండలంలోని దామెరభీమనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం ఉదావత్ లచ్చిరాంనాయక్ మాట్లాడారు. అనంతరం బాలికలకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజులత, కొండ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

బడి బయట పిల్లల గుర్తింపు

కేతేపల్లి : మండలంలోని తుంగతుర్తి, ఉప్పలపహాడ్ గ్రామాలలో బడి రాకుండా ఉన్న బడి ఈడు పిల్లలను గుర్తించేందుకు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు హాజరు కాని విద్యార్థులను గుర్తించి శుక్రవారం వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం నలుగురు పిల్లలను గుర్తించి స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించారు. కార్యక్రమంలో సీఆర్పీ కె.మహేందర్, హెచ్‌ఎం సీహెచ్.అశోక్‌రెడ్డి, వెరోనికా, ఉపాధ్యాయులు తన్నీరు శ్రీనివాస్, సురేష్‌రెడ్డి, లింగయ్య, సృజన తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా నీటిశుద్ధి ప్లాంట్

- గ్రామ శివారులో ఏర్పాటు
- చోరీకి గురవుతున్న యంత్రాలు, పరికరాలు
- పట్టించుకోని అధికారులు

కట్టంగూర్ : ప్రజలకు, విద్యార్థులకు శుద్ధమైన మంచినీరు అందించాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన రక్షిత తాగునీటి పథకం (ఆర్వో ప్లాంట్) నిర్వహణ లోపంతో నిరుపయోగంగా మారింది. కట్టంగూర్ మండల కేంద్రంలోని అంబటివాగు ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో గల ఓ గదిలో మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ రూ.4.60 లక్షల నిధులతో ఏప్రిల్ 2017న ఆర్వో(రివర్స్ ఆస్మాసిస్) ప్లాంట్‌ను ప్రారంభించారు. లక్షలు వెచ్చించి నిర్మించిన ప్లాంట్ నిర్వహణ లోపంతోపాటు అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రారంభించిన సంవత్సరానికే మూలన పడింది.

ముందుచూపు లేకపోవడంతో..

అధికారులు ముందు చూపు లేకుండా గ్రామ శివారులో ప్లాంట్ ఏర్పాటు చేయడంతో పర్యవేక్షణ కరువైంది. దీంతో గుర్తు తెలియని వ్యక్తులు తలుపులు పగులగొట్టి అందులో ఉన్న విద్యుత్ మోటార్లు, యంత్ర పరికరాలు, ప్లాంట్‌కు చెందిన వస్తువులను అపహరించుకుపోయారు. ఇంత జరిగినా సంబంధిత అధి కారులు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆరో పిస్తున్నారు. నిరుపయోగంగా మారి ఆరు సంవత్సరాలు దాటినా అధికారులు పరిశీలించిన పాపాన పోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూలకు పడిన ప్లాంట్‌ను అప్పటి ప్రజా ప్రతినిధులు గ్రామ పంచాయతీకి అప్పజెప్పాలని కోరినా ఇవ్వకపోవడంతో ఆర్వో ప్లాంట్ నిరుపయోగంగా మారింది. అధికారులు చొరవ చూపి రాబోయే వేసవిలో మంచినీటి సమస్యను తగ్గించేందుకు ప్లాంట్‌కు మరమ్మతులు చేపట్టి మండలకేంద్రంలో ఏర్పాటు చేసి తాగునీరు అందించాలని ప్రజలు కోరుతున్నారు.



నిరుపయోగంగా మారిన ఆర్వో ప్లాంట్

ప్లాంట్‌కు మరమ్మతులు చేపట్టాలి



అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌తో విద్యార్థులకు, ప్రజలకు తాగునీరు ఎంతో ఉపయోగపడింది. గ్రామానికి మంచినీరు సరఫరా నిలిచిపోయినా అంబటివాగు గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది కలిగేది కాదు. మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా కాక గ్రామస్తులు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు చొరవ చూపి ఆర్వో ప్లాంట్‌కు మరమ్మతులు చేపట్టి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలి.

–పులకరం శ్రీను, అంబటివాగు

మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం



కమ్యూనిటీ హాల్‌లో నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణంలోని ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని, పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని హిందూపూర్‌లో రూ.4.50కోట్లతో నిర్మించిన వైకుంఠధామాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. పట్టణంలో ప్రతి రోజు తాగునీరు అందించేందుకు అమృత్ పథకం ద్వారా 12ట్యాంకుల నిర్మాణంతో పాటు కొత్తగా పైపులైన్లు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. అదే విధంగా పట్టణంలో రూ.220కోట్లతో అండర్ డ్రెయినేజీ, సీసీరోడ్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అనంతరం హైదర్ ఖాన్‌గూడలో నిర్మించిన కమ్యూనిటీ హాలును ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్, కౌన్సిలర్లు, ప్రజారోగ్య, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని అవుట్‌డోర్, ఇండోర్ స్టేడియంలో నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్టుల క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పులిమామిడి మహేందర్‌రెడ్డి, గాదె రమేష్, జిల్లా క్రీడల అధికారి కుంభం నర్సిరెడ్డి, సలహాదారు గుండగోని జయశంకర్, ఫహిమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పానగల్ అభివృద్ధికి అన్ని విధాల కృషి

పట్టణంలోని చారిత్రాత్మక ప్రాంతమైన పానగల్ అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పానగల్‌లోని 2వవార్డులో మున్సిపల్ వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, స్థానిక వార్డు కౌన్సిలర్ బుర్రి రజిత యాదయ్యతో కలిసి ఎస్సీకాలనీ శ్మశానవాటిక గదుల నిర్మాణ పనులకు, మైనార్టీ శ్మశానవాటిక నుంచి డ్రెయినేజీ నీరు తొలగించే పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ వార్డుల కౌన్సిలర్లు బొజ్జ శంకర్, గణేష్, ఇబ్రహీం, గడిగే హిమబిందు శ్రీనివాస్, నాయకులు పల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, తక్కెళ్ల జంగయ్య, బుర్రి కృష్ణశేఖర్, కొప్పు సత్తయ్య, యాదయ్య, అశోక్, అలెక్స్, హర్ష, జానీ, సురేష్, వసీం, మజీద్, తహేర్, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వమే ఎలక్ట్రిక్ బస్సులను నిర్వహించాలి



నిరసన తెలుపుతున్న ఆర్టీసీ సిబ్బంది

రామగిరి(నల్లగొండ) : ఆర్టీసీ సంస్థలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని ఎస్‌డబ్ల్యూఎఫ్, సీఐటీయూ రీజినల్ అధ్యక్షుడు కె.నరసింహ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నలగొండ డిపో ఎదుట శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్ పథకాలలో సవరణలు చేయాలన్నారు. ఎంవీ యాక్ట్ –2019లో సవరణ చేయాలన్నారు. రెండు రోజులు జరిగే ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూయూ ఐఎన్‌టీసీ రీజినల్ కార్యదర్శి యార చంద్రయ్య, ఉపాధ్యక్షుడు కె.శ్యాంసుందర్, ఎ.భిక్షం, ఏఎస్ రెడ్డి, పి.ఏసోబు, ఎం.భిక్షం తదితరులు పాల్గొన్నారు.

పార్వతమ్మకు నాయకుల నివాళి



నివాళులర్పిస్తున్న శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు : మండలంలోని ఎల్లగూడెం గ్రామంలో సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం తల్లి పార్వతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో ఆమె దశదిన కర్మను శుక్రవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు హాజరై ఆమె చిత్రపటానికి నివాళులర్పించి సత్యం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు, పల్లా వెంకట్‌రెడ్డి, ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కర్నె ప్రభాకర్, పల్లె రవికుమార్, రిటైర్డ్ ఇంజనీరింగ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు శ్యాంప్రసాద్‌రెడ్డి, సీపీఐ జాతీయ కమిటీ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, చెరుకు సుధాకర్, బీజేపీ జాతీయ నాయకుడు కాసం వెంకటేశ్వర్లు, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, వివిధ పార్టీల, సంఘాల జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీనవర్గాల ఆత్మబంధువు ఠాకూర్

మునుగోడు : బహుజన రాజ్యాధికారం కోసం తన జీవితకాలం పోరాటం చేసిన బహుజన వీరుడు కర్పూర్ ఠాకూర్ బడుగు, బలహీనవర్గాల ఆత్మబంధువని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీహార్ మాజీ సీఎం కర్పూరి ఠాకూర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు గుంటోజు వెంకటచారి, నాయకులు మాలిగే యాద య్య, గుర్జ నర్సింహగౌడ్, జాజుల వెంకటేష్, రషికేష్‌గౌడ్, మల్లయ్య, శంకర్ ఉన్నారు.



మునుగోడు : ఠాకూర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

కర్పూరి ఠాకూర్ సేవలు మరువలేనివి

నల్లగొండ టౌన్ : బీహార్ రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేయడంతో పాటు తన జీవితకాలమంతా అణగారిన వర్గాల సంక్షేమానికి పాటుపడిన కర్పూరి ఠాకూర్ సేవలు మరువలేనివని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు కొనియాడారు. శుక్రవారం ఠాకూర్ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు కంది సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షుడు కాసోజు విశ్వనాథం, గోలి విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు నేలపట్ల రమేష్ పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

చండూరు: తనను, గ్రామ కార్యదర్శిని కించపరిచేలా అసభ్యపదజాలంతో సెల్‌ఫోన్‌లో స్టేటస్ పెట్టుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గట్టుప్పల్ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఖమ్మం శ్రీనివాస్ శుక్రవారం పోలీసులకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. తాను అధికారుల ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల స ర్వే నిర్వహించానని, గ్రామసభలో సైతం ఇళ్ల లబ్ధి దారుల జాబితా చదివానని తెలిపారు. ఈ విషయంపై గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తనపై ఆరోపణ లు చేస్తూ స్టేటస్ పెట్టుకున్నారని పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు : నియోజకవర్గంలోని ప్రతీ ప్రభుత్వ పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, కార్పొరేట్ పాఠశాలల్లో ఉండే సదుపాయాలు కల్పిస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో అదనంగా నిర్మించిన మూడు అదనపు తరగతి గదులతో పాటు వెదిరె పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన కళావేదికను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రానున్న రోజుల్లో ఒకటో తరగతి నుంచి పదోతరగతి వరకు ఒకే పాఠశాలలో విద్యను అభ్యసించే విధంగా అన్ని సౌకర్యాలు ఉండే విధంగా పాఠశాలలను పునర్నిర్మాణం చేస్తామన్నారు.

సాగునీరు సాధనలో రాజీపడేది లేదు..

నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు అవసరమైనా సాగునీరు అందించే విషయంలో తాను ఎక్కడా రాజీపడే ప్రసక్తి లేదని, అతి త్వరలో చెర్లగూడెం, కిష్టరాంపల్లి రిజర్వాయర్లను త్వరలో పూర్తిచేయిస్తానన్నారు. శుక్రవారం మునుగోడులోని తన క్యాంపు కార్యాలయంలో రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ శ్యాంప్రసాద్ రెడ్డితో కలిసి సాగునీటి వనరుల లభ్యతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పంచాయతీరాజ్ డీఈ నాగేశ్వరావు, వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరె మేఘారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్‌రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు జాల వెంకన్న, భీమనపల్లి సైదులు, నాయకులు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి, మక్కెన అప్పారావు, వెదిరే విజయేందర్‌రెడ్డి, పాల్వాయి జితేందర్‌రెడ్డి, చెన్నారెడ్డి, జాల మణి, సైదులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు : తరగతి గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

చెర్వుగట్టు బ్రహ్మోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వీరేశం తదితరులు

నార్కట్‌పల్లి : మండలంలోని చెర్వుగట్టులో ఫిబ్రవరి 2వతేదీ నుంచి 9వతేదీ వరకు జరిగే శ్రీపార్వతీ జడల రామలింగేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం దేవాలయ ఆవరణలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేయూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు పూర్తి చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాలకు ప్రత్యేకంగా విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల అధికారులు బాధ్యతతో పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో ఈఓ నవీన్‌కుమార్, దేవాలయ ప్రధాన అర్చకుడు రామలింగేశ్వరశర్మ, పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్‌రెడ్డి, నేతగాని కృష్ణ, రేగట్టె నర్సిరెడ్డి, నల్ల వెంకన్న, గడుసు శశీధర్‌రెడ్డి, రేగట్టె నవీన్‌రెడ్డి, వరాల రమేష్, రాదరపు భిక్షపతి, జేరిపోతుల భరత్, సీనియర్ అసిస్టెంట్ ఇంద్రసేనారెడ్డి, సురేశ్‌శర్మ, శ్రీకాంత్‌శర్మ తదితరులు ఉన్నారు.

అధైర్య పడొద్దు.. అందరం అండగా ఉంటాం

శాలిగౌరారం : అధైర్య పడొద్దు.. మీ కుటుంబానికి అందరం అండగా ఉంటాం.. మల్లయ్యను హత్య చేసిన దుండగులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శాలిగౌరారం మండలంలో నాలుగు రోజుల క్రితం హత్యకు గురైన ఉప్పలంచ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల నాయకుడు బండారు మల్లయ్య కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబీకులతో మాట్లాడి మల్లయ్య హత్యకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ నరిగె నర్సింహ, డీసీసీ కార్యదర్శి గూని వెంకటయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, నాయకులు నూక కిరణ్‌కుమార్, గంట్ల వేణుగోపాల్‌రెడ్డి, షేక్ ఇంతియాజ్, చింత ధనుంజయ్య, బండారు సాలయ్య, గణేశ్, కిషోర్, పరమేశ్, రవి, గోపీనాథ్, సైదులు తదితరులు ఉన్నారు.



బండారు మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

ఆర్టిజన్స్‌ను వెంటనే కన్వర్షన్ చేయాలి



నిరాహార దీక్షలో మాట్లాడుతున్న కరెంట్‌రావు

నల్లగొండ : విద్యుత్ సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్స్‌ను వెంటనే కన్వర్షన్ చేయాలని టీఆర్‌వీకేఎస్ కంపెనీ సెక్రటరీ కరెంట్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని సర్కిల్ విద్యుత్ కార్యాలయం వద్ద ఆర్టిజన్స్ విద్యుత్ ఉద్యోగుల నిరాహార దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యుత్ సంస్థలో 20సంవత్సరాలుగా ఎవరికి ఆటంకం కలిగించకుండా విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్స్‌కు అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఆర్టిజన్స్ జేఏసీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సలీంపాష, తుమ్మల వీరారెడ్డి, గుర్రం వెంకట్‌రెడ్డి మాట్లాడారు. దీక్షలకు తమ పూర్తి సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పెరిక శేఖర్, శ్రీపతి రమేష్, జిట్టబోయిన లింగస్వామి, దాసరి యాదయ్య, హతీరాంనాయక్, గుండ్ల లింగారెడ్డి, పోతెపాక విజయ్, కాశీరాములు, చంద్రశేఖర్‌రెడ్డి, సురేష్‌బాబు, యూనిస్, గోవర్ధన్‌రెడ్డి, ఉమాదేవి, అరుణ, రమా, నాగమణి, రఫీయాబేగం, లక్ష్మి, పరమేష్, జానకి, నర్సింహ, ప్రవీణ్, లక్ష్మీనారాయణ, పరమేష్, సతీష్, యాదయ్య, శ్రీకాంత్, రామచందర్‌నాయక్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

అవయవదానంపై అవగాహన

నల్లగొండ టూటౌన్ : అవయవదానంతో మరొకరి ప్రాణం కాపాడవచ్చని, అవయవదానంపై అవగాహన అవసరమని జాతీయ సేవా పథకం ఎంజీయూ సమన్వయకర్త డాక్టర్ మద్దిలేటి పసుపుల అన్నారు. శుక్రవారం ఎంజీ యూనివర్సిటీలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవయవ దానంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అవయవ దానంపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వివిధ కళాశాలల పీఓలు, డాక్టర్లు ఆనంద్, శేఖర్, శ్రీనివాస్, వీరస్వామి, సుధాకర్, శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్ర, అనితకుమారి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

ప్రజాపాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

చిట్యాల : ప్రజాపాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెలిమినేడు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో ఆయన ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో అధికారులు నిక్కచ్చిగా వ్యవహరించి ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా అర్హులైన వారిని సంక్షేమ పథకాల జాబితాలో చేర్చాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. సమావేశంలో తహసీల్దార్ కృష్ణనాయక్, గ్రామ ప్రత్యేకాధికారి అమరేందర్, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మాజీ చైర్మన్ పిశాటి భీష్మారెడ్డి, కార్యదర్శి లింగస్వామి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, వెంకట్‌రెడ్డి, వీరేశం, గణేష్ పాల్గొన్నారు.

ప్రతి లబ్ధిదారులకు పథకాలు : ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్ : పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని నెల్లిబండ గ్రామంలో శుక్రవారం జరిగిన ప్రజా పాలన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయాధికారి జానిమియా, ఏపీఓ రమణయ్య, పంచాయతీ కార్యదర్శి ఇమడపాక సరస్వతి, మాజీ ఎంపీటీసీ యానాల శేఖర్‌రెడ్డి, లింగమంతుల స్వామి దేవాలయం చైర్మన్ యానాల యాదగిరెడ్డి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల : వెలిమినేడులో మాట్లాడుతున్న ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్ : మండలంలోని తాటికల్, చందుపట్ల, మున్సిపాలిటీలోని 2, 16వవార్డులో శుక్రవారం ప్రజా పాలన సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను అధికారులకు వివరించారు. ఆయా సభల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీఓ చంద్రశేఖర్, తహసీల్దార్ జుమురుద్దీన్, ఎంఈఓ మేకల నాగయ్య, మాజీ ఎంపీటీసీలు గాదగోని శ్రీలతకొండయ్య, లక్ష్మీవెంకన్న, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందిస్తాం

కట్టంగూర్ : అర్హులందరికీ పథకాలు అందేలా చూస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు సుంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, మండల ప్రత్యేక అధికారి కోటేశ్వర్‌రావు, తహసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, డీటీ సుకన్య, ఎంపీఓ చలపతి, ఏఓ గిరిప్రసాద్, కార్యదర్శులు ఉన్నారు.



నకిరేకల్ : నెల్లిబండ గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

ముగిసిన గ్రామ సభలు

తిప్పర్తి : రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాల అమలుపై ఈ నెల 21నుంచి 24వరకు నిర్వహించిన గ్రామ సభలు ముగిశాయి. శుక్రవారం చివరి రోజు మండలంలోని ఇండ్లూరు, యాపలగూడెం, ఎల్లమ్మగూడెం, ఆరేగూడెం, గంగన్నపాలెం, తిప్పర్తి, సర్వారం గ్రామాల్లో నిర్వహించారు. సభల్లో తహసీల్దార్ స్వప్న, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీఓ జానయ్య, ఏఓ, కార్యదర్శులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతీఒక్కరికి సంక్షేమ పథకాలు

శాలిగౌరారం : ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీఒక్కరికి అందుతాయని నల్లగొండ ఆర్డీఓ అశోక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బండమీదిగూడెం, తిరుమలరాయునిగూడెం, జాలోనిగూడెం, రామగిరి, శాలిలింగోటం, తుడిమిడి గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించారు. ఆయా గ్రామాలలో జరిగిన గ్రామసభలలో తహసీల్దార్ యాదగిరి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సుధాకర్, డిప్యూటీ తహసీల్దార్ వరప్రసాద్, ఏఓ సౌమ్యశృతి, ఎంపీఓ పద్మ, ఇరిగేషన్ ఏఈ రాములు, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

అర్హులు ఆందోళన చెందొద్దు

మునుగోడు : ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై అర్హులు ఆందోళన చెందవద్దని డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొంపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో చండూరు ఆర్‌డీఓ శ్రీదేవి, ఎంపీడీఓ శాంతకుమారి, తహసీల్దార్ నరేందర్, సూపరింటెండెంట్ విజయ ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ ఎస్.నరేష్, ఏఓ పద్మజ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వార్డు సభలు

నల్లగొండ టూటౌన్ : ప్రజపాలన కార్యక్రమంలో భాగంగా పట్టణంలో 4 రోజుల పాటు నిర్వహించిన వార్డు సభలు శుక్రవారం ముగిశాయి. రోజుకు 12వార్డుల చొప్పున 48 వార్డుల్లో వార్డు సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. చివరి రోజు పద్మావతి కాలనీలో జరిగిన వార్డు సభకు మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, స్థానిక కౌన్సిలర్ వేణుగోపాల్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

జాతీయ కవి సమ్మేళనానికి 'ఇంద్రధనస్సులు'

రామగిరి(నల్లగొండ): జిల్లాలోని చిట్యాల పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి రాసిన 'ఇంద్రధనస్సులు' అనే కవిత 2025గాను గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆకాశవాణి జాతీయ కవి సమ్మేళనానికి ఎంపికైంది. ఈ కవిత 22 భారతీయ భాషాల్లోకి అనువదించబడి శనివారం 10 గంటలకు అన్ని ఆకాశావాణి కేంద్రాల్లో అన్ని భాషల్లో ప్రసారం కానుంది. నర్సింహారెడ్డి రాసిన ఇంద్రధనస్సులు జాతీయ కవి సమ్మేళనానికి ఎంపిక కావడం పట్ల చిట్యాల పట్టణానికి చెందిన తెలంగాణ సాహితి ఉమ్మడి నల్లగొండ జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ తండు క్రిష్ణ కౌండిన్య, అధ్యక్షుడు కుకుడాల గోవర్ధన్‌లు హర్షం వ్యక్తం చేశారు.